క్లుప్తంగా

అంత్యక్రియలకు రైతు సాయం


నగదు అందజేస్తున్న రైతు

రఘునాథపాలెం: మండలంలోని చిమ్మపుడికి చెందిన పి.గోపులు మృతి చెందగా నిరుపేద కుటుంబానికి చెందడంతో అతని అంత్యక్రియలకు గ్రామానికి చెందిన రైతు సత్తి నర్సయ్య, కుటుంబసభ్యులు మంగళవారం రూ.65వేలు ఆర్థిక సాయం అందజేశారు. నర్సయ్య, మోహన్‌రావు తదితరులు ఉన్నారు.

3 నుంచి స్తంభాద్రిలో లక్ష్మీజయంతి ఉత్సవాలు

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని దివ్యక్షేత్రమైన శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి జయంతి ఉత్సవాలను మార్చి 3 నుంచి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోక కల్యాణార్థం శ్రీ లక్ష్మీ పౌండరీక యాగం, విశేష పూజలు నిర్వహించబడతాయని, 28వ వార్షిక శ్రీలక్ష్మీ జయంతి ఉత్సవ, శ్రీ లక్ష్మీ యాగమహోత్సవాల్లో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

రఘునాథపాలెం: మండల పరిధిలోని కామంచికల్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు సీపీఎం రఘునాథపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజా రవాణా సౌకర్యం లేక ప్రయాణికులు, ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థులు నిత్యం ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శి వీరయ్య, జిల్లా ఉపేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టి.ప్రవీణ్, గండు లక్ష్మినారాయణ, చెరుకూరి మురళి కృష్ణ, హన్మంతు శేషగిరి పాల్గొన్నారు.

విద్యతోనే అంతరాలు దూరం


మాట్లాడుతున్న అధికారులు

తిరుమలాయపాలెం: విద్యతోనే సమాజంలో అంతరాలు తొలగి అందరూ సమానంగా ఉండాలని, అందరు బాగా చదువుకుని రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ పుల్లయ్య అన్నారు. మంగళవారం మండలంలోని మేడిదపల్లిలో పౌరహక్కులపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు నిర్వహించి అనంతరం రామాలయంలో పూజలు నిర్వహించారు. ఎంపీడీఓ జయారం, ఎంపీపీ మంగీలాల్, సర్పంచ్ బండ్ల విజయసురేష్, ఎంపీటీసీ పుష్పలత, పంచాయతీ కార్యదర్శి సాలె ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	సార్
వినోద	వినరో భాగ్యము విష్ణుకథ
సాయిరాం	కోనసీమ థగ్స్
ఆదిత్య	సెల్ఫీ
శ్రీనివాస	వాల్తేరు వీరయ్య
సుందర్	మిరపకాయ్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	26	బచ్చలికూర	2
వంకాయ	26		10
బెండకాయ	60	పాలకూర	3
పచ్చిమిర్చి	26		20
కాకర	38	చుక్కకూర	2
బీర	56		10
దొండ	34	తోటకూర	2
పొట్లకాయ	30		10
చిక్కుడు	46	గోంగూర	2
గోరుచిక్కుడు	36		10
క్యాబేజీ	16	మెంతికూర	5
క్యాలీఫ్లవర్	25		20
ఆలుగడ్డ	18	కొత్తిమీర	1
చామగడ్డ	64		20
క్యారెట్	22	పుదీన	1
క్యాప్సికం	50		20

-ఖమ్మం వ్యవసాయం

‘సైన్స్’తో వ్యక్తిత్వ వికాసం

సైన్స్‌తో వ్యక్తిత్వ వికాసం కలుగుతుందని పలువురు వక్తలు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను మంగళవారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఆయన సైన్స్‌కోసం చేసిన సేవలు కొనియాడారు. ముఖ్యంగా రామన్ ఎఫెక్ట్‌ను విశదీకరించారు. ఈ మేరకు సైన్స్ ఎక్స్‌పోల్లో విద్యార్థులు విజ్ఞానానికి సంబంధించిన ఎగ్జిబిట్లను ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్


కూసుమంచి: కస్తూర్బా పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిట్లతో విద్యార్థులు


ఖమ్మం సహకారనగర్: రెజొనెన్స్ ఎస్‌వీఎంలో ప్రదర్శనలను తిలకిస్తున్న డైరెక్టర్ నాగేంద్రకుమార్


రెజొనెన్స్ శ్రీనగర్‌లో..


షైన్ ఇండియా పాఠశాలలో ప్రదర్శనలను తిలకిస్తున్న మేయర్ నీరజ, యజమాన్యం


లిటిల్ ఇండియన్స్‌లో..


మౌంట్‌ఫోర్టులో సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న డీఈఓ సోమశేఖర శర్మ, తదితరులు


న్యూ ఇరాలో సైన్స్ ఎక్స్‌పోను ప్రారంభిస్తున్న జిల్లా సైన్స్ అధికారి సైదులు, చైర్మన్ రమణారావు


రఘునాథపాలెం: వేపకుంట్ల పాఠశాలలో సీవీ రామన్‌కు నివాళి..


నేలకొండపల్లి: ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సదస్సులో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ పరంజ్యోతి


తిరుమలాయపాలెం: పిండిప్రోలు కళాశాలలో..


కామేపల్లి(కారేపల్లి): ముచ్చర్ల ఉన్నత పాఠశాలలో..


ఖమ్మంక్రైం: కృష్ణప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో సైన్స్‌ఫేర్‌ను ప్రారంభిస్తున్న హృదయ్‌మీనన్


హార్వెస్ట్‌లో సైన్స్‌ఎక్స్‌పోను ప్రారంభిస్తున్న కరస్పాండెంట్ రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డి

‘కంటివెలుగు’ను వినియోగించుకోండి..


కళ్లజోడు తొడుగుతున్న మేయర్ నీరజ

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని కంటి వెలుగు కేంద్రాలను మేయర్ పునుకొల్లు నీరజ మంగళవారం సందర్శించారు. 28వ డివిజన్ ప్రకాశ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని పరిశీలించిన మేయర్ నీరజ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ బృహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టారని, దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ప్రతీ పేదవాడికి కంటి చూపు అందించాలనే ఉద్దేశంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ప్రజలు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, డిప్యూటీ మేయర్ ఫాతిమ జోహర, కార్పొరేటర్ గజ్జల లక్ష్మి వెంకన్న, డాక్టర్ ప్రభందా, సూపర్‌వైజర్ వేణుగోపాల్, ప్రత్యేక అధికారి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆపత్కాలంలో ఆదుకోవడమే లక్ష్యం


మాట్లాడుతున్న ఏసీపీ బస్వారెడ్డి

ఖమ్మంరూరల్: ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే పోలీసులు తక్షణ కర్తవ్యమని రూరల్ ఏసీపీ బస్వారెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని పెదతండాలో గల ప్రియదర్శిని ఇం–నీరింగ్ మహిళా కళాశాలలో సోమవారం విద్యార్థినులకు, పోలీసులకు జరిగిన అవగాహనా సదస్సుల్లో ఏసీపీ మాట్లాడుతూ... ఆపద సమయంలో దిక్కుతోచని స్థితిలో ఉన్న వారికి అభయ హస్తమిస్తూ వారికి న్యాయం చేయడమే పోలీసుల లక్ష్యమన్నారు. 100కు డయల్ చేయడం వల్ల క్షణాల్లో పోలీస్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుసూదన్, ట్రాఫిక్ ఏసీపీ రమేష్, సీఐ అశోక్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జీవాలతో ఆర్థికాభివృద్ధి సాధించాలి


నట్టల నివారణ మందు వేస్తున్న వైద్యులు

నేలకొండపల్లి: జీవాలతో ఆర్థికాభివృద్ధి సాధించాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ టి.సంజయ్‌రెడ్డి సూచించారు. మండలంలోని ఆచార్లగూడెంలో మంగళవారం జీవాలకు ఉచిత నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జీవాలకు వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. నట్టల నివారణ వలన జీవాల్లో ఎదుగుదల ఉంటుందన్నారు. జీవాలు ఆరోగ్యం ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేగూరి శ్రావణ్‌కుమార్, గొర్రెల సహకార సంఘం అధ్యక్షుడు అమరబోయిన భిక్షం, కార్యదర్శి మాగం సైదయ్య, వార్డు సభ్యులు మార్తి గోపి, లిక్కి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలి


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

ఖమ్మం సహకారనగర్: విద్యార్థులను చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక, తదితర అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేయాలని ప్రముఖ వైద్యులు కూరపాటి ప్రదీప్‌కుమార్ అన్నారు. మంగళవారం త్రివేణి పాఠశాల యాన్యువల్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపుడి వీరేంద్రచౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, సీఆర్వో మురళీకృష్ణ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాధికారం దక్కే వరకు పోరాటాలు

నేలకొండపల్లి: బహుజనులకు రాజ్యాధికారం దక్కే వరకు పోరాటాలు నిర్వహించాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అల్లిక వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మండలంలోని పైనంపల్లి గ్రామంలో మంగళవారం పర్యటించారు. ఇటీవల మృతి చెందిన నాగులు కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బహుజనులను ఓట్ల బ్యాంక్‌గానే చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం జరగాలంటే బీఎస్పీ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పీ.సీ.వీరస్వామి, పాలేరు డివిజన్ అధ్యక్షుడు రమేష్, నాయకులు బీమాల మధు, కుక్కల కనకరావు పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు శంకుస్థాపన

రఘునాథపాలెం: మండలంలోని చింతగుర్తి పంచాయతీలో సీసీ రోడ్ల నిర్మాణానికి మంగళవారం సర్పంచ్ మెంటం రామారావు, ఎంపీటీసీ మాలోత్ లక్ష్మి, ఉపసర్పంచ్ కేవీఆర్‌లు శంకుస్థాపన చేశారు. పనులన్నీ వేగంగా నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాతా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్య అందించటమే లక్ష్యం

కూసుమంచి: జలగం వెంగళరావు జూనియర్, డిగ్రీ కళాశాలల ద్వారా పేద విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించటమే ధ్యేయమని కళాశాలల కార్యదర్శి రమేష్ అన్నారు. మంగళవారం జరిగిన ఫేర్‌వెల్ డే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటి వరకు ఈ కళాశాలల ద్వారా ఎందరో పేద విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నతులుగా ఎదిగారన్నారు. విద్య వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో తాము కేవలం స్కాలర్‌షిప్‌తోనే కార్పొరేట్‌కు ధీటుగా విద్యను అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, ఎంఈఓ బీవీ రామాచారి, గ్లోబల్ పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ ఇర్షాద్ పాల్గొన్నారు.

వైస్ ప్రిన్సిపాల్‌కు వీడ్కోలు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రత్నప్రసాద్ సంగారెడ్డి తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా వెళ్తున్న సందర్భంగా మంగళవారం కళాశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహ్మద్ జకీరుల్లా, అధ్యాపకులు బివి రెడ్డి, రమేష్, సీతారాం, రమణ, రమేష్, మోహన్‌రావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

ట్రాన్స్‌ఫార్మర్‌తో పొంచి ఉన్న ప్రమాదం


మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీకి ఆనుకుని ఏర్పాటుచేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. ఇటు ఇంటర్, అటు డిగ్రీ కాలేజీ మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేయగా.. ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టలేదు. విద్యార్థులు ఏ మాత్రం ఏమారుపాటుగా ఉన్నా ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున అధికారులు స్పందించాలనే విజ్ఞప్తులు వెల్లువెత్తుతున్నాయి.

- నేలకొండపల్లి

ప్రశ్నించాల్సిన అధికారి : ఎస్.ఎన్.శాస్త్రి, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్
సెల్ నంబర్ : 9912062520

దోషులను కఠినంగా శిక్షించాలి


ఖమ్మం మామిళ్లగూడెం: కొవ్వొత్తుల ర్యాలీతో నిరసన తెలుపుతున్న నాయకులు


ఖమ్మంమయూరిసెంటర్: ర్యాలీ నిర్వహిస్తున్న గిరిజన సంఘం నాయకులు..


రఘునాథపాలెం: వీఆర్‌బంజర్‌లో..


కూసుమంచిలో మానవహారం..


ఖమ్మం సహకారనగర్: టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ..

ఖమ్మం సహకారనగర్: వరంగల్ కాకతీయ వైద్య కళాశాల విద్యార్థిని డాక్టర్ ధరావత్ ప్రీతి మృతిపై విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చావా దుర్గాభవాని డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని యూటీఎఫ్ భవన్ నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జివి నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు, నర్సింహరావు, బుర్రి వెంకన్న, రాంబాబు, అనురాధ పాల్గొన్నారు.

కూసుమంచి: వైద్య విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యకు కారణమైన సీనియర్ విద్యార్థి సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రదర్శన చేపట్టి మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్, మండల కార్యదర్శి గోకినపల్లి గోపి, నవీన్, హుస్సేన్, మోహన్, సాయి, స్వాతి పాల్గొన్నారు.

ఖమ్మంమయూరిసెంటర్: ప్రీతి మృతికి కారకులైన నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని తెలంగాణ గిరిజన సంఘం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో బోస్ బొమ్మ సెంటర్ నుంచి మార్కెట్ యార్డ్ వరకు నిరసన ర్యాలీని నిర్వహించారు. అనంతరం భూక్యా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన నిరసన సభలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, కార్యదర్శి లాకావత్ బాలు నాయక్, భూక్యా సుభద్ర, శంకర్ నాయక్, ఆంగోత్ లచ్చు నాయక్, శ్రీను, రాజేష్, హీరాలాల్, రాము, సక్రు పాల్గొన్నారు.

ఖమ్మం మామిళ్లగూడెం: బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మెడికల్ విద్యార్థిని ప్రీతి మృతికి నిరసనగా కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించింది. ఈ కార్యక్రజుమంలో ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కేవీ.కృష్ణారావు, కో కన్వీనర్ భద్రూనాయక్, వెంకట రమణ, దాసరి శ్రీను, నజీమా, ఉపేంద్ర, చంద్రశ్రీ, రమ్య, అఖిల్, శంకర్, పార్వతమ్మ, మంగమ్మ, సైదాబీ, రెహమాన్, సంజీవరావు, రాంబాబునాయక్, శ్రీనివాసరావు, జంగిపల్లి రవి, ఆనంద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపాలెం: మండలంలోని వీఆర్‌బంజర్‌లో కొవ్వొత్తుల ప్రదర్శన తీశారు. ప్రీతి మృతికి కారుకులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

కళాశాల సందర్శన

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాలను ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు మంగళవారం సందర్శించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ జి.కృష్ణ ప్రిన్సిపాల్ రాజేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరి అండ్ కరస్పాండెంట్ జి.ధాత్రి, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

‘ఇంటింటికీ టీడీపీ’ ప్రారంభం


సభ్యత్వాలు అందజేస్తున్న నాయకులు

ఖమ్మంఅర్బన్: టీడీపీని బలోపేతం చేయడంలో భాగంగా నగరంలో ‘ఇంటింటికీ టీడీపీ’ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఖమ్మం త్రీ టౌన్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు కూరపాటి వెంకటేశ్వర్లు మాట్లాడారు. అన్ని డివిజన్లలో నాయకులు బాధ్యతగా ఇంటింటికీ వెళ్లి టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ సభ్యత్వ నమోదు చేయించాలని సూచించారు. అనంతరం 27 డివిజన్‌లో పలువురిని కలిసి సభ్యత్వ నమోదు చేయించారు. నాయకులు గుత్తా సీతయ్య, మేకల సత్యవతి, వెంకన్న, గుండపిన్ని నాగేశ్వరావు, తలపనేని జయరాం, కందిబండ నరసింహారావు, కె.అనిత నాయకులు తదితరులు పాల్గొన్నారు .

ఘనంగా టైలర్స్‌డే

ఖమ్మం మామిళ్లగూడెం: వరల్డ్ టైలర్స్ డేను మంగళవారం పాకబండ బజార్ 24వ డివిజన్‌లో స్పందన ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. స్పందన ఫౌండేషన్ అధినేత యం.రాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీచర్ షేక్ రజియా, శ్రీనివాసరావు, ఎస్.డి.నబీ హుస్సైన్, జ్యోత్న, శాంతి, సల్మా, రాధిక, రజియా, రాణి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యాన క్యాలెండర్లు పంపిణీ


క్యాలెండర్లు పంపిణీ చేస్తున్న నాయకులు

రఘునాథపాలెం: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్లను మండలంలోని చిమ్మపూడిలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఖమ్మం నగర అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భూక్యా బాలాజీ, జోసేబోయిన పాపయ్య, తిరుమల భద్రారెడ్డి, కోటేర్ నర్సిరెడ్డి, అల్లు వెంకటరెడ్డి, గుండ్ల గోవర్ధన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.